పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో కలిగినవారికి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ 1.25 కోట్లు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 28: సింగరేణి యాజమాన్యం వారు ఉద్యోగుల సంక్షేమం అలాగే వారి శ్రేయస్సు కొరకు ఇంతగానో కృషి చేస్తుంది అందులో భాగంగా సింగరేణి యాజమాన్యం వారు గతంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వారితో వారి బ్యాంకు నందు శాలరీ ఎకౌంటు కలిగి ఉన్న సింగరేణి ఉద్యోగులస్తులకు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ ను కోటి రూపాయల నుండి కోటి 25 లక్షల రూపాయల వరకు ఇచ్చేలా ఒప్పందం చేసుకోవడం జరిగింది. నూతనంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఆధ్వర్యంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారితో యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ పై కోటి 25 లక్షల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ పై ఒప్పందం చేసుకోవడం జరిగింది. కావున ఉద్యోగస్తులందరూ వారి అనుకూలతను బట్టి పై తెలిపిన బ్యాంకులలో మరియు నూతనంగా ఒప్పందం జరిగిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ నందు వారి శాలరీ ఎకౌంటును కలిగి ఉన్నట్లయితే దురదృష్టవశాత్తు ఏమైనా యాక్సిడెంట్ ప్రమాదాల జరిగి మరణించిన ఉద్యోగస్తుల కుటుంబాలకు పై తెలిపిన యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కరేజ్ క్రింద బ్యాంకు నుండి వారి కుటుంబ సభ్యులకు రూపాయలు కోటి నుండి కోటి 25 లక్షలు కవరేజ్ ప్యాక్ గా ఇవ్వడం జరుగుతుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలియజేసారు. అలాగే ఈ అవకాశాన్ని ఉద్యోగస్తులు అందరూ తప్పక సద్వినియోగపరచుకోవాల్సిందిగా సూచించారు.

రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి

ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 28: సోమవారం భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ముందుగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి ఏఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు.పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఏఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ విధులే కాకుండా సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.రోడ్లపై సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏఎస్పీ తో పాటు అధికారులు సిబ్బంది మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై తిరుపతితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

అందరినీ ఆకట్టుకున్న ఆర్ట్ క్రాఫ్ట్

ప్రముఖ సాంస్కృతిక సంస్థ సూర్య చంద్ర అధ్వర్యంలో ఆదివారం కూకట్‌పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ హాల్‌లో చిన్నారులు చిత్రీకరించిన వివిధకళా చిత్రాలు, క్రాఫ్ట్ అందరీని ఆకట్టుకున్నారు. ప్రముఖ ఆర్ట్ క్రాఫ్ట్ గురు వాడపల్లి శ్రావణి శ్రీదరా చార్యులు విద్యార్థులు 15మంది పాల్గొన్నారు.పిల్లలను ప్రోత్సహిస్తున్న శ్రావణిని అభినందించారు.

చిన్నారులందరుకు సూర్యచంద్ర అవార్డులు, ప్రశంసా పత్రాలు, బాలాజీ అవార్డులు అందజేసారు.ఆర్ట్ క్రాఫ్ట్ గురు వాడపల్లి శ్రావణి శ్రీదరా చార్యులు ను బాలాజీ అవార్డు బహుకరించి సత్కరించారు.ఈ కార్యక్రమణికి సాన్వయకర్తగా వ్యవహరించిన నాట్య గురువు తులసి రెడ్డి ని సత్కరించి అవార్డు అందజేసారు.

పాఠశాల విద్యాశాఖలో కీలక పోస్టులు భర్తీ చేయాలి

- టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్

రాయికల్(వాయిస్ టుడే): పాఠశాల విద్యా శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్ మాట్లాడుతు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 11 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పాఠశాల విద్యాశాఖలోని కీలక పోస్టులైన మండల విద్యాధికారులు ఉపవిద్యాధికారులు జిల్లా విద్యాధికారులు డైట్ లెక్చరర్స్ బి.ఎడ్ కాలేజీ లెక్చరర్స్ ఐఏఎస్ఇ మరియు ఎస్సీఈఆర్టీ ప్రొఫెసర్ మొదలగు కీలక పోస్టులు భర్తీ చేయకపోవడం వలన విద్యా శిక్షణ మరియు పర్యవేక్షణ అస్తవ్యస్తంగా మారింది, ఉపాధ్యాయ శిక్షణ సంస్థలైన డైట్ కాలేజీలు బి.ఎడ్ కాలేజీలు ఐఏఎస్ఈ ఎస్సీఈఆర్టీ లలో దాదాపుగా 90 శాతం రెగ్యులర్ లెక్చరర్ మరియు ప్రొఫెసర్ పోస్టులు గత 15 సంవత్సరాలుగా ఖాళీగా ఉండి చాత్రోపాధ్యాయులకు మరియు ఇన్ సర్వీస్ టీచర్లకు నాణ్యమైన శిక్షణ అందడం లేదు ఇట్టి శిక్షణా సంస్థలలో కాంట్రాక్టు పద్ధతి మరియు డిప్యూటేషన్ పద్ధతిన సిబ్బందిని నియమించడంతో విద్యా ప్రమాణాలు కొంటుపడుతున్నాయి. పర్యవేక్షణాధికారులైన మండల విద్యాధికారులు ఉప విద్యాధికారులు జిల్లా విద్యాధికారుల పోస్టులు చాలావరకు ఇన్చార్జులు మరియు అదనపు బాధ్యతలు కలిగిన వారు ఉండడం వల్ల పర్యవేక్షణ సంపూర్ణంగా జరగక విద్యావ్యవస్థ గాడి తప్పుతున్నది. విద్యాశాఖలో పై పోస్టులను 70% అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్ మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ లకు ప్రమోషన్లు కల్పించి 30% రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాల్సి ఉన్నది విద్యా శాఖలో వేల మంది ఉపాధ్యాయులు ఎం.ఎడ్ ,పిహెచ్డి, స్లేట్, నెట్ పరీక్షలు ఉత్తీర్ణులై ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న కూడా ఇట్టి విషయమై గత ప్రభుత్వం చొరవ చూపలేదు ,ఏకీకృత రూల్స్ ఏర్పాటు చేయలేదు, కనీసం విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో యూనియన్ నాయకులతో సమీక్ష సమావేశాలు కూడా నిర్వహించలేదు. ప్రస్తుత ప్రభుత్వం పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతులు ఏర్పాటు చేయడం, ఐఎఫ్బి బ్యానల్స్ ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు ద్వారా కార్పొరేట్ పాఠశాలకు దీటుగా మౌలిక వసతులు ఏర్పాటు చేయుచున్నది ఈ కొద్ది కాలంలోనే ఉపాధ్యాయుల మరియు గెజిటెడ్ హెడ్మాస్టర్ ల ప్రమోషన్ల ద్వారా ఖాళీలు భర్తీ చేసి విద్యావ్యవస్థ పై తనదైన ముద్ర వేసింది. గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం విద్యాశాఖ పై పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించడం ద్వారా విద్యావ్యవస్థ ప్రక్షాళనకు పూనుకున్నారు. ఇట్టి తరుణంలో ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ నిబంధనలు ఏర్పాటు చేసి విద్యాశాఖ అనే బహుళ అంతస్తుల భవనానికి పిల్లర్స్ లాంటి విద్యాశాఖ అనే వృక్షానికి బలమైన వేళ్లలాంటి పైన పేర్కొన్న శిక్షణాధికారులు మరియు పర్యవేక్షణాధికారుల పోస్టులను సత్వరమే ప్రమోషన్ల ద్వారా మరియు రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేసి విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని, బడుగు బలహీన వర్గాల పిల్లలందరికీ విద్యా ఫలాలు సంపూర్ణంగా అందేలా చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను

నేడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ఎత్తివేత

నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి

నిండుకుండలా సాగర్ జలాశయం

నాగార్జునసాగర్ జులై 28 : కృష్ణానది ఎగువనున్న ప్రాజెక్టులన్ని కూడా వరద నీటితో పూర్తిస్థాయితో నిండి ఉండటంతో దిగువున్న జరాశ్యాలకు నీటిని విడుదల చేస్తున్నారు ఈ నేపథ్యంలో నాగార్జునసాగర్ జలాశయం కూడా వరద నీటితో నిండింది. నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయి లో నిండడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులు నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సాగర్ గేట్లను మంగళవారం ఉదయం 10 గంటలకు గేట్లనుతెరిచి దిగువ కృష్ణకు నీటిని విడుదల చేయనున్నట్లు సాగర్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ సూపరిండెంట్ ఇంజనీర్ మల్లికార్జున్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రి లక్ష్మణ్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొననున్నారు వీరు హెలికాప్టర్లో సాగర్ బీసీ గురుకుల ఆవరణలో దిగిన అనంతరం ప్రధాన డ్యామ్ చేరుకొని గేట్ల ద్వారా నీటిని కృష్ణ బేసన్ కు విడుదల చేయనున్నారు .

ఎగువ కృష్ణా ప్రాంతంలో ఉన్న జలాశయాలు పూర్తిస్థాయిలో నిండడంతో శ్రీ శైలానికి భారీ వరదరావడంతో పూర్తిస్థాయి లో నిండింది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.10 అడుగుల వద్ద ఉన్నది. అదేవిధంగా ప్రాజెక్టు గరిష్ఠ నీటి నిల్వ 215.80 టీఎంసీలకు గాను ఇప్పుడు 199.27 టీఎంసీలు ఉన్నాయి. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు.విద్యుత్ ఉత్పత్తి చేసి 66,232 క్యూసెక్కుల నీరు సాగర్ కు విడుదల చేస్తున్నారు. కాగా, శనివారం రాత్రి భారీగా వరద ఉండటంతో అధికారులు రెండు గేట్లు ఎత్తివేశారు. అయితే ఆదివారం ఉదయానికి ప్రవాహం తగ్గడంతో ఒక గేటును మూసివేశారు. దీంతో ప్రస్తుతం ఒక గేటు ద్వారా 26,744 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. మొత్తం నాలుగు గేట్లను నీటిని విడుదల చేశారు. వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతుండటంతో సాగర్ నిండు కుండలా మారింది. ఈ నేపథ్యంలో కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేస్తూ, ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో కరెంటు ఉత్పత్తి చేస్తున్నారు.

నీటి సమాచారం

పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 584.70 అడుగులకు చేరుకుంది. సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 296.5695 టీఎంసీలుగా ఉన్నది. మొత్తం నీటి విడుదల మొత్తం నీటి విడుదల 42,913 క్యూసెక్కులుగా ఉన్నది. ఈ సందర్భంగా అధికారులు అన్ని ఏర్పాట్లను చూస్తున్నారు.

మంత్రులు సాగర్ లోపర్యటన సందర్భంగా పోలీసుల హెలిపాడ్ ల్యాండింగ్ స్థల పరిశీలన

నాగార్జునసాగర్ జులై 28 : నాగార్జునసాగర్ లో మంగళవారం మంత్రుల బృందం పర్యటన సందర్భంగా హెలిపాడ్ ల్యాండింగ్ స్థలాన్ని నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్,పరిశీలించారు, సోమవారము,విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య తో కలిసి స్థానిక సాగర్ గురుకుల పాఠశాలలో హెలిపాడ్ ల్యాండింగ్ స్థలాన్ని పరిశీలించారు మంగళవారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల కార్యక్రమానికి మంత్రుల బృందం పాల్గొననున్నారు,ఈ సందర్భంగా సాగర్ సిఐ శ్రీను నాయక్ మాట్లాడుతూ మంత్రుల బృందం పర్యటనకు సాగర్ లో ఏర్పాట్లను పూర్తి చేశాం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక కారణాల వల్ల యువకుడి ఆత్మహత్య

చేవెళ్ల... జూలై 28(వాయిస్ టుడే) వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.శంకర్ పల్లి పోలీస్ వారు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ పల్లి మండలం పరీవేద గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్ (24),తండ్రి బుచ్చయ్య, వెంకటేష్ ఆదివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాల కారణంగా మనస్థాపానికి గురి చెందిన వెంకటేష్ ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిపారు. ఇట్టి విషయమై పోలీసు వారు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

రైతుసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమే : యార్లగడ్డ

హనుమాన్ జంక్షన్ : రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామంలో సోమవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుని వారి నుండి అర్జీలు స్వీకరించిన ఆయన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఇతోదికంగా నిధులు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటల్లో రైతులు ఖాతాలో డబ్బు జమ చేసిన సంగతి గుర్తు చేశారు. బుడమేరు వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం విడుదల చేసి రైతులను ఆదుకున్నామన్నారు. ఏడాది ముందుగానే సాగునీటిని విడుదల చేసినట్లు చెప్పారు. రైతులకు ఇచ్చే వ్యవసాయ రుణాలను పెంచినట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో రసాయన ఎరువుల కొరత నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. రాబోయే రెండేళ్లలో గన్నవరం నియోజకవర్గ ముఖచిత్రం మారనుందని జోశ్యం చెప్పారు. గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలుపుతానని ప్రజలందరూ తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయ్యాల రాజేశ్వరరావు ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్ రాష్ట్ర తెలుగు రైతు నాయకులు గుండపనేని వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండపల్లి వెంకన్న మాజీ సర్పంచ్ ఆర్నెపల్లి సూరిబాబు గ్రామ సర్పంచ్ ఆర్నెపల్లి రవివర్మ, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గండిపూడి నితీష్ కుమార్, చలసాని శ్రీను, డీసీ చైర్మన్ కొమ్మరెడ్డి రాజేష్, మొవ్వ వెంకటేశ్వరరావు, బొమ్ములూరు ,దంటగుంట్ల సర్పంచులు కాటూరి విజయభాస్కర్, యజ్జవరపు రంగారావు, చిన్నారి చిన్నా, సింగవరపు చంద్రమౌళి, ప్రసాద్ పాల్ కర్ర, మొవ్వ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు...